క్లుప్తంగా

ఎరువుల దుకాణాల తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న ఏడీఏ దేవ్‌సింగ్

మిర్యాలగూడ: ఫర్టిలైజర్ దుకాణాదారులు స్టాక్ వివరాల రికార్డులు పక్కాగా నమోదు చేయాలని ఏడీఏ దేవ్‌సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల షాపుల వద్దనే ఎరువులు, పురుగుమందులను కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఓ సైదానాయక్ ఉన్నారు.

పీఆర్టీయూ అసోసియేట్ జిల్లా అధ్యక్షుడిగా రమేష్



వాసికర్ల రమేష్

కొండమల్లేపల్లి : పీఆర్టీయూ టీఎస్ అసోసియేట్ జిల్లా అధ్యక్షుడిగా వాసికర్ల రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు డివిఎస్ ఫణికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి ఆయనను అభినందించారు.

పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

మిర్యాలగూడ టౌన్ : విశ్వాస పరిచర్య ప్రార్థనా మందిరం పాస్టర్ ధీరావత్ హన్యానాయక్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. వరద బాధితులకు సేకరించిన దుస్తులు, బియ్యం ఖమ్మం, విజయవాడకు పంపించగా మిగిలిన వాటిని పేదలకు పంపిణీ చేసినట్లు పాస్టర్ తెలిపారు. అనంతరం వరద ప్రాంతాల ప్రజలు క్షేమంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్ రమాబాయితో పాటు పలువురు పాల్గొన్నారు.

స్వచ్ఛతకు ప్రాధాన్యం



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

హాలియా : పరిసరాల పరిశుభ్రతతో పాటు స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని మున్సిపల్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవికుమార్ తెలిపారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపాలిటీలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు, ఉపాధ్యాయులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ భవాని, స్కూల్ స్టాఫ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

దేవరకొండ: బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకూరి నర్సింహ, పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు నేతాళ్ల వెంకటేష్, చందీశ్వర్, వెంకటేష్, రెడ్డి శంకర్,రవి, సైదులు, హరి, తదితరులున్నారు.

డివిజన్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

చింతపల్లి: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ జెడ్పీటీసీ హరినాయక్ అన్నారు. మండల పరిధిలోని కుర్మేడ్ జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం డివిజన్ స్థాయి క్రీడా పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాచ కొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, సింగిల్ విండో డైరెక్టర్ అండేకర్ అశోక్, మాజీ సర్పంచ్ కురుమేటి బజార్, గౌని జంగయ్య, నాదరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో యూరియా

చందంపేట : రైతులకు యూరియా అందుబాటులో ఉన్నట్లు తిమ్మాపురం పీఏసీఎస్ చైర్మన్ కొండ్రె శ్రీశైలంయాదవ్ తెలిపారు. బుధవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు 60 టన్నులు యూరియా సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 40 టన్నులను రైతులకు విక్రయించినట్లు తెలిపారు. ఇంకా 20టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. యూరియా కావాల్సిన రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం జిరాక్స్‌తో పీఏసీఎస్ కేంద్రంలో సంప్రదించాలని కోరారు.

ఆ.. పాఠశాలలు తెరుచుకునేనా !

- పెద్దవూర మండలంలో ఇప్పటివరకు 18పాఠశాలలు మూత
- బడిబాట నిర్వహిస్తున్నా ప్రయోజనం అంతంతే..
- ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య

పెద్దవూర: ప్రభుత్వ విద్య నానాటికీ మసకబారుతోంది. అన్ని వసతులు కల్పిస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్నా.. క్షేత్ర స్థాయిలో పలు సమస్యలు వేధిస్తుండటంతో విద్యార్థుల సంఖ్య క్రమేపీ తగ్గుతూ.. మూతపడుతున్న పాఠశాలల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటివరకు పెద్దవూర మండలంలో విద్యార్థులు లేరనే కారణంతో 18పాఠశాలలు మూతపడ్డాయి. ఇందులో 12గిరిజన తండాల్లోని పాఠశాలలే ఉండటం గమనార్హం. అయితే, ఇటీవల విద్యాశాఖపై సమీక్షించిన సీఎం విద్యార్థులు లేరనే సాకుతో పాఠశాలలను మూసి వేయవద్దని, ఆ సంఖ్యతో సంబంధం లేకుండా నడిపించాలని ఆదేశించారు. మూతపడిన పాఠశాలలను సైతం 2024–25 విద్యా సంవత్సరంలో తెరిపిస్తామని పేర్కొన్నారు. మూతపడిన పాఠశాలలను తెరిపించటం అటుంచితే, ఈ విద్యా సంవత్సరంలోనూ 5 పాఠశాలలు విద్యార్థులు లేరనే సాకుతో మూసివేశారు.

సౌకర్యాల కొరత

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ×మన ఊరు 'మన బడి' పేరుతో పాఠశాలల ఆధునీకరణకు శ్రీకారం చుట్టినా.. మొదటి విడత కూడా పనులు పూర్తి కాలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 'అమ్మ ఆదర్శ పాఠశాలలు' పేరుతో పనులు చేపట్టారు. వాటికి సైతం దిక్కు లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, డిజిటల్ విద్యావిధానం, ఇంగ్లిష్ మీడియం బోధన అంటూ ప్రభుత్వం చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు వేధిస్తున్నాయి. ప్రతి యేటా బడిబాట చేపడుతూ విద్యార్థుల ఇంటింటికీ వెళ్లి నచ్చజెప్పినా తల్లిదండ్రులు వినే పరిస్థితి లేదు. విద్యార్థుల తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలగడం లేదు. చాలా పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు ఉన్నారు. ఇలాంటి కారణాలతో తల్లిదండ్రుల చూపు ప్రైవేటు పాఠశాలల వైపు పడుతున్నాయి.



మూతపడిన మల్లెవానికుంటతండా పాఠశాల

విద్యార్థులు లేక..

పెద్దవూర మండలంలో మొత్తం 47 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, 11 ప్రాథమికోన్నత పాఠశాలలు, 7జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీనిలో ప్రాథమిక పాఠశాలల్లో 1483 మంది, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 763, తొమ్మిది, పది తరగతుల్లో 468 మంది కలిపి మొత్తం 2713 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కాగా వీటిలో 18 పాఠశాలలు విద్యార్థులు లేక మూతపడ్డాయి.

ఉపాధ్యాయులు ఉండి విద్యార్థులు లేని పాఠశాలలు

మండలంలో మొత్తం 18 పాఠశాలలు మూత పడగా 11 పాఠశాలల్లో ఉపాధ్యాయులు సైతం లేరు. కాగా సుద్దబావితండా, జయరాంతండా, నాయినివానికుంటతండా, నాయినివానికుంట, రామన్నగూడెం, ఏనేమీదిగూడెం, కోమటికుంటతండా ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కొక్క ఉపాధ్యాయుడు ఉండగా విద్యార్థులు లేరనే సాకుతో వేరే పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్కులు, సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనం వంటివి అందిస్తున్నాం. బడిబాట ద్వారా ఇంటింటికీ వెళ్లి అవగాహన చేపట్టాము. అయినా తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గు చూపడం లేదు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి తప్పకుండా మూతపడిన పాఠశాలలను తెరిపించేందుకు కృషి చేస్తా.

– తరి రాములు, ఎంఈఓ, పెద్దవూర

రాష్ట్రంలో గాడితప్పిన విద్యారంగం



ఎస్ఎఫ్ఐ దీక్షను ప్రారంభిస్తున్న డబ్బికార్ మల్లేష్

మిర్యాలగూడ అర్బన్: రాష్ట్రంలో విద్యారంగం గాడి తప్పిందని సీపీఎం రాష్ట్ర నాయకుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్షను మల్లేష్ ప్రారంభించి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, దామరచర్ల కస్తూరిబా గాంధీ పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని విద్యార్థులు కోరుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేలుకొల్పేందుకు ఈ నెల 27న హైదరాబాద్‌లో ఇందిరాపార్క్ వద్ద జరిగే విద్యార్థి మహాగర్జనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ముడావత్ జగన్, కుర్ర సైదానాయక్, న్యూమాన్, ప్రసన్న, వీరన్న, సంపత్, నవదీప్, దత్తు పాల్గొన్నారు.

అక్టోబర్ 2నుంచి దసరా మహోత్సవాలు



జెండావిష్కరణలో పాల్గొన్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అక్టోబరు 2నుంచి 12వ తేదీ వరకు మిర్యాలగూడ పట్టణంలో దసరా మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ సమితి అధ్యక్షుడు యడవల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపు రాజీవ్‌గాంధీ స్టేడియంలో భూమి పూజతో పాటు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రేపాల పురుషోత్తంరెడ్డి, శ్రీనివాస్, రమేష్, నవీన్, గాయం ఉపేందర్‌రెడ్డి, శంకర్‌నాయక్, సాధినేని శ్రీనివాస్‌రావు, కౌన్సిలర్లు చిలుకూరి రమాదేవి, దేశిడి శేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్‌రెడ్డి, రవి, శేఖర్, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చిట్టిబాబు నాయక్, శివ, లక్ష్మారెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరి సస్పెన్షన్



సమావేశంలో మాట్లాడుతున్న సర్వయ్య

గుర్రంపోడు : పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడ్డారనే అభియోగం మేరకు కొప్పోలుకు చెందిన సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఆవుల వెంకన్న, మొసంగి గ్రామ కాంగ్రెస్ నాయకుడు నిరసనమెట్ల బాలయ్యను ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ఆదేశానుసారం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య యాదవ్ తెలిపారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేసేవారిపై క్రమశిక్షణ చర్యలకు వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు.

ఎంపీడీఓ సస్పెన్షన్‌ను రద్దు చేయాలి

ఎంపీడీఓ మంజుల సస్పెన్షన్ రద్దు చేయాలని కాంగ్రెస్ మండల నాయకులు అధికారులను కోరారు. నిధులు లేని కారణంగానే అన్ని గ్రామ పంచాయతీలకు గడ్డి యంత్రాలను కొనుగోలు చేయలేదని తెలిపారు. అధికారులు పునరాలోచన చేసి ఎంపీడీఓ సస్పెన్షన్‌ను రద్దు చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, సూదిని జగదీశ్వర్‌రెడ్డి, సత్తయ్య,యాదయ్య పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

మిర్యాలగూడ: ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ చంద్రకళ అన్నారు. బుధవారం దామరచర్ల మండల కేంద్రంలో గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా సీడీపీఓ చంద్రకళ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, పప్పులుల, నువ్వులు, బెల్లం, గుడ్లు నిత్యం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మాధవి, విజయ, సంధ్య, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

పోషకాహారంతో రక్తహీనత దూరం

వేములపల్లి(మాడ్గులపల్లి): ప్రతిరోజు పోషకాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత బారిన పడకుండా ఉంటారని సీడీపీఓ చంద్రకళ అన్నారు. బుధవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వెంకటమ్మ, ఏపీఎం చంద్రకాంత్, సూపర్‌వైజర్ లక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.



మిర్యాలగూడ : గర్భిణులకు సీమంతం చేస్తున్న సీడీపీఓ చంద్రకళ తదితరులు

పోషక ఆహారం తీసుకోవాలి

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లిలోని ఎస్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో బుధవారం కిశోర బాలికలకు పోషణ అభియాన్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శారద, ఉపాధ్యాయులు నీల పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రత పాటించాలి

మిర్యాలగూడ టౌన్ : పాటు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ పద్మ అన్నారు. బుధవారం పట్టణంలోని సీతారాంపురంలో గల అంగన్‌వాడీ కేంద్రం –1,2,3లలో జరిగిన పోషణ మాసం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ చంద్రకళ, ఆశా వర్కర్ నాగమణి తదితరులున్నారు.

డీపీఆర్ ఆమోదించకపోవడం సరికాదు

డిండి: డిండి ఎత్తిపోతల పథకానికి డీపీఆర్‌ను ఆమోదించకపోవడం సరికాదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి అయిలయ్య అన్నారు. బుధవారం డిండి మండల పరిధిలోని టి.గౌరారంలో ఏర్పాటు చేసిన సీపీఎం 6వ మహాసభ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ మాదిరిగా కాకుండా కాలువ నిర్మాణానికి పర్యావరణ అనుమతులకు లేఖలు రాసి సరిపడా నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. డిండి ఎత్తిపోతల పనులను త్వరగతిన పూర్తి చేసి దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగు, తాగునీటిని అందించాలని ఆయన కోరారు. సమావేశంలో నాయకులు నల్ల వెంకటయ్య, నల్ల చిన్న వెంకటయ్య, బుడిగ వెంకటేశం, లక్ష్మణ్, నరసింహ, పార్వతమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాధికారులు బాధ్యతల స్వీకరణ



మిర్యాలగూడ ఎంఈఓ బాలును సన్మానిస్తున్న పీఆర్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు



చింతపల్లి : మండల విద్యాధికారి అంజయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



త్రిపురారం మండల విద్యాధికారి రవిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ : మిర్యాలగూడ ఎంఈఓగా బాలు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఆయనను పీఆర్టీయూ నాయకులు, పలువురు ఉపాధ్యాయులు సన్మానించారు.

మాడ్గులపల్లి ఎంఈఓగా వెంకటమ్మ

వేములపల్లి(మాడ్గులపల్లి): మాడ్గులపల్లి ఎంఈఓగా సీహెచ్.వెంకటమ్మ బుధవారం బాధ్యతలు చేపట్టారు.టీఎస్‌పీఆర్టీయూ మండల నాయకులు ఎంఈఓను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నిరంజన్‌రెడ్డి, రఫి, భూక్య లక్ష్మణ, వేణుగోపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, పద్మ, శ్రీనివాస్‌రెడ్డి, లింగారెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

చింతపల్లి ఎంఈఓగా అంజయ్య

చింతపల్లి: చింతపల్లి ఎంఈఓగా అంజయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. మండల విద్యాధికారిగా బాధ్యతలను చేపట్టిన ఆయనను వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు పూలమాలతో సత్కరించారు.

డిండి ఎంఈఓగా గోప్యానాయక్

డిండి: మండల పరిధిలోని చెర్కుపల్లిలో జీహెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న ఇస్లావత్ గోప్యానాయక్ స్థానిక ఎమ్మార్సీ భవన్‌లో బుధవారం ఎంఈఓగా(ఎఫ్ఏసీ) అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంఈవోగా పని చేసిన ఇస్లావత్ సామ్యానాయక్ చందంపేట మండలంలో పోలేపల్లి ప్రభుత్వ యూపీఎస్‌లో కాంప్లెక్స్ హెచ్ఎంగా బదిలీపై వెళ్లడంతో గోప్యానాయక్ ఇక్కడికి ఎంఈఓగా వచ్చారు. ఎంఈఓను ఉపద్యాయులు సన్మానించారు.

చందంపేట : చందంపేట మండల విద్యాధికారిగా కె.చందర్ నియమిస్తూ జిల్లా విద్యాధికారి ఉత్తర్వులుజారీ చేశారు. ఈ సందర్భంగా చందర్‌ను మండల ఉపాధ్యాయులు సన్మానించారు. నేరెడుగొమ్ము ఎంఈఓగా రఘు నియమితులయ్యారు. ఈ మేరకు డీఈఓ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

త్రిపురారం ఎంఈఓగా రవి

త్రిపురారం : మండలంలోని పెద్ద దేవుల పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న రమావత్ రవి త్రిపురారం మండల ఎంఈఓగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు రమావత్ రవిని మార్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, శ్రీనివాస్, యూటీఎఫ్ నాయకులు శివయ్య, మదు, మాలోతు దశరథ నాయక్, హరి నాయక్, హనుమా నాయక్, బాబురావు, గంగాదర్, రవి కుమార్, వెంకట్, విష్ణు కుమార్, వరలక్ష్మీ, లలిత ఉన్నారు.

నిడమనూరు ఎంఈఓ లావూరి వెంకన్న

నిడమనూరు మండలంలోని తుమ్మడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న లావూరి వెంకన్న ఎంఈఓగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ సంఘం అధ్యక్షుడు పాంపాటి శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, గౌతం, యూటీఎఫ్ నాయకులు సైదులు, అంజయ్య, వేద శ్రీ పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి ఎంఈఓగా వెంకటయ్య

పెద్దఅడిశర్లపల్లి : పెద్దఅడిశర్లపల్లి మండల ఎంఈవోగా ఏ. వెంకటయ్య, గుడిపల్లి ఎంఈఓగా సముద్రాల శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎంఈఓలను పలువురు ఉపాధ్యాయులు సన్మానించారు.

కొండమల్లేపల్లి ఎంఈఓగా నాగేశ్వర్‌రావు

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వర్‌రావు ఎంఈఓగా నియమిస్తూ డీఈవోగా ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం బాధ్యతలు చేపట్టిన నాగేశ్వర్‌రావును ఉపాధ్యాయులు సన్మానించారు.

సంక్షిప్త సమాచారం

సామూహిక అనగాస్టమి వ్రతాలు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని శ్రీసాయిదత్తా ఆశ్రమంలో బుధవారం సామూహిక అనగాష్టమి వ్రతాలు ఆచరించారు. ముందుగా ఆలయంలోని నాగసాయి, దత్తాత్రేయ విగ్రహాలకు భక్తులు అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గుండా శ్రీనివాస్, గుడుగుంట్ల నరేందర్, మట్టయ్య, సోమన్న, సత్యనారాయణ, జగన్నాథరావు, జానకిరాముడు, రవి కిరణ్, విక్రం, వెంకన్న, అంజిబాబు, అరుణ, భాగ్యలక్ష్మి, పద్మ, చంద్రకళ, భవాని, శారద ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ

మిర్యాలగూడ టౌన్ : ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ సూచించారు. బుధవారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ ఉన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

చందంపేట : ఎగువ ప్రాంతం నుంచి భారీగా నీరు వస్తుండడంతో డిండి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీటిపారుదల శాఖ అధికారి ఫయాజ్ కోరారు. డిండి ప్రాజెక్టు నుంచి దిగువకు 8,360 క్యూసెక్కుల నీరు వస్తోందని మోత్యతండా, నక్కలగండి, బొల్లారం, దేవరచర్ల, అచ్చంపేట ప్రాంతాల ప్రజలు, గొర్రెల కాపరులు అటువైపు వెళ్లకూడదని సూచించారు.

అజ్మాపురంలో వైద్యశిబిరం

పెద్దఅడిశర్లపల్లి : గ్రామీణుల ఆరోగ్య పరిరక్షణే లయన్స్ క్లబ్ లక్ష్యం అని దేవరకొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ అన్నారు.బుధవారం పెద్దఅడిశర్లపల్లి మండలంలోని అజ్మాపురం గ్రామంలో యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో వస్కుల రోహినమ్మ ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ వనం భిక్షమయ్య, సముద్రాల ప్రభాకర్, నిరంజన్, బుచ్చయ్య, గాజుల రాజేష్ పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి



పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ రాములు

పెద్దవూర: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మండల విద్యాధికారి తరి రాములు అన్నారు. బుధవారం మండలంలోని పులిచర్ల జెడ్పీ హెచ్ఎస్‌లో అండర్–14, అండర్–17 విభాగాలలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) క్రీడాపోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. విద్యార్థులు పాఠశాల దశ నుంచే క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని సూచించారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు ఈ నెల 27, 28 తేదీల్లో హాలియాలో నిర్వహించే డివిజన్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో తిరుమలగిరి ఎంఈఓ కె.శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ, సుదర్శన్, రామాంజిరెడ్డి, లక్ష్మీప్రభ, పీడీలు శోభారాణి, కూతాటి మురళీ, లెనిన్‌బాబు, రామయ్య, శివరాం పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్‌కు సన్మానం

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని హనుమాన్‌పేట అంగన్‌వాడీ కేంద్రానికి చెందిన నేమాని సుజాత ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా ఎంపికైంది. స్థానిక వార్డు కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి ఆధ్వర్యంలో బుధవారం సూజాతను ఘనంగా సన్మానించారు. కౌన్సిలర్ రమాదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాల్సిన బాధ్యత టీచర్లపై ఉందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ తిరుమలేశ్వరీ, చిలుకూరి శ్యాం తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ భూమిలో వరి నాట్లు

- తొలగించిన రెవెన్యూ సిబ్బంది

మిర్యాలగూడ టౌన్ : ప్రభుత్వ భూమిలో గుర్తుతెలియని వ్యక్తులు వేసిన వరినాట్లను రెవెన్యూ అధికారులు తొలగించారు. మిర్యాలగూడ పట్టణంలోని అద్దంకి–నార్కట్‌పల్లి ప్రధాన రహదారి వెంట గల సర్వే నంబరు 626లోని ప్రభుత్వ భూమిని సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దున్ని నాట్లు వేశారు. తహసీల్దారు హరిబాబు, మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబుతో కలిసి బుధవారం ఆ భూమిని పరిశీలించి డోజర్‌తో వరినాట్లను తొలగింపజేశారు. వారి వెంట ఆర్ఐలు బాణావత్ సత్యనారాయణ, ఠాగూర్ రామకృష్ణ ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శులను విధుల్లోకి తీసుకోవాలని వినతులు

- సస్పెన్షన్ ఎత్తివేయకుంటే మూకుమ్మడి సెలవులు ఇవ్వాలని నోటీసులు అందజేత

మిర్యాలగూడ : జిల్లాలో సస్పెండ్ చేసిన పంచాయతీ కార్యదర్శులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ పలువురు పంచాయతీ కార్యదర్శులు బుధవారం మిర్యాలగూడలో సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పాటుపడే తమను ఉన్నతాధికారులు వేధింపులు, ఒత్తిళ్లకు గురిచేస్తూ సస్పెండ్ చేయడం సరికాదన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని కోరారు. సమస్యలను పరిష్కరించేంతవరకు సామూహిక సెలవులు మంజూరు చేయాలని కోరారు.

వేములపల్లి (మాడ్గులపల్లి): జిల్లాలో సస్పెండ్ చేసిన పంచాయతీ కార్యదర్శులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ పలువురు పంచాయతీ కార్యదర్శులు బుధవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. సమస్యను పరిష్కరించేంత వరకు సామూహిక సెలవులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సరిత, సతీష్, షకీరాబేగం, ఖాసీం ఉన్నారు.

ఎంపీడీఓకు వినతి

దేవరకొండ: మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులకు సామూహిక సెలవులు మంజూరు చేయాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు బుధవారం ఎంపీడీఓ నీలిమకు వినతిపత్రం అందజేశారు. సస్పెండ్ చేసిన కార్యదర్శులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకట్, బలరాం, నిరంజన్, మూర్తి, శంకరయ్య, పూర్ణచందర్, రమేష్, సునీత, సమ్రీన్, ప్రత్యూష, శ్రీజ, అనిల్‌కుమార్ ఉన్నారు.



మిర్యాలగూడ : సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

సెలవులకు అనుమతి ఇవ్వండి

పెద్దవూర: మూకుమ్మడి సెలవులకు అనుమతి ఇవ్వాలని బుధవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ ఉమాదేవికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కార్యదర్శులు విజయ్‌కుమార్, శ్యాంసుందర్‌రెడ్డి, ముంతాజ్, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మీ, రాధ, మాధవి, సతీష్, మున్నీర్, శివ, శంకర్, పరమేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

గుర్రంపోడు : కార్యదర్శుల సస్పెన్షన్‌ను రద్దు చేయాలని కోరుతూ మండలంలోని పంచాయితీ కార్యదర్శులు బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. సస్పెన్షన్‌లు రద్దు చేసే వరకు సామూహిక సెలవుల్లోకి వెళ్తామన్నారు.



దేవరకొండ : ఎంపీడీఓ నీలిమకు వినతిపత్రం ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు

త్రిపురారం : పంచాయతీ కార్యదర్శులను అకారణంగా విధుల నుంచి సస్పెండ్ చేయడం తగదని త్రిపురారం మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు షేక్ జాఫర్ అన్నారు. చిన్న చిన్న కారణాలు చూపుతూ గుర్రంపోడు ఎంపీడీఓ మంజుల, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, జూనియర్ పంచాయతీ కార్యదర్శి స్వప్నలను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ మండలంలోని 32 గ్రామ పంచాయతీ పంచాయతీ కార్యదర్శులు మూకుమ్మడిగా సెలవు పెట్టారు. బుధవారం ఎంపీడీఓ విజయ కుమారికి వినతిపత్రం అదజేశారు. కార్యక్రమంలో కొడిరెక్క రాజేంద్ర కుమార్, జిల్లా ఉపేందర్, శ్యామ్, అజ్మత్, నవీన్ కుమార్, మంగమ్మ, అనిత పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి :పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ పంచాయతీ కార్యదర్శులు ఈనెల 26న సామూహిక సెలవులు పెడుతున్నట్లు బుధవారం కొండమల్లేపల్లి ఎంపీడీఓ రాంరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సరస్వతి, వెంకటయ్య, కిరణ్, శ్రావణ్‌కుమార్ ఉన్నారు.



పెద్దవూర ఎంపీడీఓ ఉమాదేవికి వినతిపత్రం అందిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : పని ఒత్తిడి, ఆర్థిక భారం తట్టుకోలేక మండలంలోని పంచాయతీ కార్యదర్శులు సామూహిక సెలవులు పెడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు బుధవారం ఎంపీడీయో బిక్షంరాజుకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు సైదానాయక్, కొండల్‌రెడ్డి, రాజు, సురిగ జనార్దన్, రామకృష్ణారెడ్డి, సుజాత, సోని పాల్గొన్నారు.

చందంపేట ఎంపీడీఓకు వినతి

చందంపేట : సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సామూహిక సెలవులకు అనుమతి ఇవ్వాలని ఎంపీడీఓ లక్ష్మికి పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు లింగారెడ్డి ఆధ్వర్యంలో కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.